Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
24-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 124

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# 175 నియోజకవర్గాల్లో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు

సత్తెనపల్లి, సీఎం చంద్రబాబు నాయకత్వంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో పీపీపీ పద్ధతిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆదివారం పల్నా డు జిల్లా సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో అదనపు భవనాన్ని ఆయన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలసి ప్రారంభించారు. సత్తెనపల్లిలోని రాజుపాలెం మండలంలో వంద పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో 300 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల ను త్వరలో భర్తీ చేసి, డాక్టర్ల కొరత తీరుస్తామన్నారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య సేవలు అందిస్తోందన్నారు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్



## భూసేకరణ, నిధుల వివరాలు సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశం

## సీతారాముల కల్యాణానికి రావాలంటూ సీఎం రేవంత్‌కు మంత్రి సురేఖ ఆహ్వానం

హైదరాబాద్: భద్రాచలం దేవస్థానం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలంటూ అధికారులను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానంలో ఏప్రిల్ 6న నిర్వహించే శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలంటూ ముఖ్యమంత్రిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ అర్చకులు, అధికారులు ఆహ్వానించారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎంను ఆయన నివాసంలో కలిసిన వారు.. ఆహ్వా న పత్రాన్ని అందించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మలనూ ఆహ్వానించారు. అనంతరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను సీఎం, మంత్రులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. భద్రాచలం ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను

- మిగతా 2వ పేజీలో




## నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం

దాదాపు రూ.5,400 కోట్లతో 2025-26 బడ్జెట్

## ప్రాంతీయ భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు

కృత్రిమ మేధతో అనువాదం

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడి




## ఇ'షాన్‌దార్' రైజర్స్

తొలి 42 బంతుల్లో 100 పరుగులు... 87 బంతుల్లో 200 పరుగులు... ఇక మిగిలింది 300 లక్ష్యమే... ఐపీఎల్‌లో 300 పరుగులు సాధ్యమా అనే ప్రశ్నకు జవాబిచ్చేలా ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు దానిని ఈసారి అందుకోలేకపోయినా దాదాపు చేరువగా వచ్చింది. తమ అత్యధిక టీమ్ స్కోరుకు ఒక పరుగు మాత్రమే తక్కువ చేసి ఐపీఎల్ టోర్నీ చరిత్రలో రెండో అత్యధిక స్కోరును తమ పేరిటే లిఖించుకుంది. మారింది సీజన్ మాత్రమే తాము కాదు అంటూ సన్‌రైజర్స్ బ్యాటర్లు చెలరేగిపోయారు.






## నేను కేసీఆర్ అంత మంచోణ్ణి కాదు

- రాసి పెట్టండి.. ఏ ఒక్కర్నీ వదిలేది లేదు
- మళ్లీ మన రాజ్యం వస్తుంది
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం
- వరంగల్‌లో రజతోత్సవ సభతో సన్నాసుల నోళ్లు మూతపడాలి

కరీంనగర్ :'కాంగ్రెసను గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ.. నిర్బంధం.. సోషల్ మీడియాలో పోస్టు పెట్టగానే కేసులు పెడుతున్నారు! మళ్లీ మన రాజ్యం వస్తుంది.. నేను కేసీఆర్ అంత మంచివాణ్ణి కాదు.. రాసిపెట్టండి. ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదు. విదేశాలకు వెళ్లిన వారిని సైతం వదిలేది లేదు' అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

## జస్టిస్ వర్మపై దర్యాప్తు... కీలక దశకు

- మార్చి 15నే సీజేఐ దృష్టికి డబ్బు కట్టల విషయం
- జస్టిస్ వర్మకు మూడు ప్రశ్నలు వేసి లిఖితపూర్వక సమాధానాలు రాబట్టాలని సూచించిన సీజేఐ
- ఆర్నెల్ల కాల్ రికార్డులూ తీసుకోవాలని సూచన
- మొబైల్‌ఫోన్లు పారేయవద్దని, వాటిలో డేటా డిలీట్
- చేయొద్దని జస్టిసవర్మకు సూచించాలని ఆదేశం
- ఆ గది నా ఇంట్లో భాగం కాదు.. ప్రాంగణంలో ఉంది
- ఇది నా ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర: జస్టిస్ వర్మ
- ఇప్పటికీ మాకు ఆ ప్రాంతంలో కాలిన నోట్లు
- దొరుకుతున్నాయి.. పారిశుద్ధ్య కార్మికుల వెల్లడి






## సొ'రంగం' వదిలేస్తారా?

**నెల రోజులైనా కానరాని గల్లంతైన కార్మికుల జాడ**

**ఇప్పటివరకు ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన చోటుకు పక్కనే తవ్వకాలు**

**ఇక మిగిలింది సరిగ్గా ప్రమాదం జరిగిన చోట తవ్వకాలు జరపడమే**

**అక్కడ తవ్వితే మళ్లీ సొరంగం కూలుతుందనే భయాందోళనలు**

**నేడు సీఎం నేతృత్వంలో సమీక్ష.. సహాయక చర్యల కొనసాగింపుపై నిర్ణయం!**

నాగర్‌కర్నూల్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం సరిగ్గా ఎక్కడ కుప్పకూలిందో అక్కడ తవ్వకాలు జరిపేందుకు అవకాశాలు లేవా?.. సహాయక చర్యల్లో పాల్గొంటున్న కొందరు అధికారులు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమిస్తున్నారు. ఇప్పటివరకు సొరంగం పైకప్పు కూలిన ప్రాంతం నుంచి పక్కకు కొట్టుకువచ్చిన బండరాళ్లు, మట్టి, బురద, తుక్కును



## నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం

తిరుమల, : టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరుగనుంది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో సభ్యులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా 2025–26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గతేడాది రూ. 5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే సిద్ధం చేసిన 30కి పైగా అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించడంతో పాటు ముడిసరుకుల కొనుగోళ్లు, ఇంజనీరింగ్ పనులకు నిధుల కేటాయింపులపైనా సమావేశంలో తీర్మానాలు చేయనున్నారు. సీఎం సూచన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం నూతన ట్రస్టు ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ డిపాజిట్లను జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిపుణుల కమిటీ సిఫారసులపైనా చర్చించనున్నారు. ఇక వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించనున్నారు. అలిపిరిలో కొండలను అనుకుని ప్రైవేటు నిర్మాణాలు లేకుండా టెంపుల్ కారిడార్‌గా చేసే అంశంపైనా నిర్ణయం తీసుకోనున్నారు.

## భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని ఆదేశించారు. అనంతరం దేవస్థానం రామాయణ పారాయణదారుడు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు రచించిన తెలుగు కావ్య ప్రబంధ కథలు గ్రంథాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలుగులో ఎంతో మంచి గ్రంథాన్ని రా శారని కృష్ణమాచార్యులును ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, దేవాదా య శాఖ ముఖ్య కార్యదర్శి శైల జా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**రహీం ఆగాఖాన్‌కు సీఎం అభినందనలు..**

షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా, ఆగాఖాన్ డెవల్‌పమెంట్ నెట్‌వర్క్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రహీం ఆగాఖాన్‌కు సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, అభివృద్ధి కోసం ఆగాఖాన్ నెట్‌వర్క్ చేస్తున్న కృషి ఎంతో అమూల్యమైందని ఓ ప్రకటనలో కొనియాడారు. రహీం ఆగాఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి ఆగాఖాన్ నెట్‌వర్క్ సహకారం మరింత పెరగాలని సీఎం ఆకాంక్షించారు.

## ప్రాంతీయ భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు

న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు తీర్పులను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతతో అనువదించే ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్)ల సహకారంతో కోర్టులో జరిగే వాదనలు, తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువదించే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. నేషనల్ ఇన్‌ఫర్మటిక్ సెంటర్ (ఎన్ఐసీ) ఇందులో కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంటులో ఇటీవల మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. తెలుగుతోపాటు అస్సామీ, బెంగాలీ, గారో, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, ఖాసీ, కొంకణి, మలయాళం, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంథాలీ, తమిళం, ఉర్దూల్లోకి అనువదిస్తున్నట్టు వివరించారు. ఇందుకోసం సుప్రీంకోర్టు రిజిస్ట్రీ.. ఐఐటీ%–%మద్రాసు సహకారం తీసుకుంటోందని తెలిపారు. అనువాదాలకు సంబంధించిన నమూనాలను 200 మంది అడ్వకేట్ ఆన్ రికార్డు(ఏవోఆర్)లకు అందించామని పేర్కొన్నారు. వాటిపై వారి అభిప్రాయాలను కోరామని తెలిపారు. ఏఐ సాంకేతికతను కేవలం కోర్టులోని వాదనలు, తీర్పుల అనువాదానికి మాత్రమే పరిమితం చేస్తున్నామని, న్యాయ నిర్ణయంలో ఎటువంటి పాత్ర ఉండబోదని స్పష్టం చేశారు.

## విపక్షాలవి అవకాశవాద రాజకీయాలు

హైదరాబాద్,:కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్‌లవి అవకాశవాద రాజకీయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కాకున్నా, దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక భాష, ప్రాంతం పేరిట దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడి మాట్లాడటం చూస్తుంటే వారి నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. దేశంలో లేని సమస్యను సృష్టించి.. బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. హిమాచల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే అధికారమని స్పష్టం చేశారు. దక్షిణాదిన బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్‌లు కుట్ర పన్నాయని ఆరోపించారు. కుటుంబ, కుంభకోణ, అవినీతి పార్టీలు ముఠాగా ఏర్పడి మోదీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. “డీలిమిటేషన్‌పై కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. డీలిమిటేషన్ జరగాలంటే దేశవ్యాప్తంగా ముందుగా జనగణన జరగాలి. డీలిమిటేషన్‌పై కమిటీ ఏర్పాటు కావాలి. అన్ని రాష్ట్రాల్లో ఆ కమిటీ అభిప్రాయాలు తీసుకోవాలి. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర కీలకం. ఏమీ జరగక ముందే ఏదో జరిగిపోతోందంటూ సీఎం రేవంత్, కేటీఆర్‌లు ఒకే సమావేశంలో మాట్లాడటం విడ్డూరం. ఎన్నికల హామీలు, గ్యారెంటీల అమలుపై సీఎం రేవంత్ దృష్టిపెట్టాలి. కేంద్రంపై, డీలిమిటేషన్‌పై విమర్శలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తగ్గదని గుర్తుంచుకోవాలి. పార్లమెంటు ఎన్నికల ముందు కూడా ఇవే పార్టీలు బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని తప్పుడు ప్రచారం చేశాయి. డీలిమిటేషన్ చేసినపుడు కేంద్రం దేశంలోని అన్ని ప్రాంతాలకూ సమన్యాయం చేస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సయోధ్య కోసం మజ్లిస్ ప్రయత్నిస్తోంది.

## సొ'రంగం' వదిలేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

తొలగించారు. ఇక సొరంగం ఎక్కడైతే కూలిందో అక్కడ శిథిలాలను తొలగించాల్సి ఉండగా, అక్కడ తవ్వకాలు జరిపితే మళ్లీ సొరంగం కుప్పకూలి సహాయక సిబ్బందికి ప్రమాదం వాటిల్లవచ్చనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సహాయక చర్యలు కొనసాగించాలా? లేక నిలుపుదల చేయాలా? అన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. మొత్తం 12 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాల్గొంటుండగా, వారికి తోడుగా రాడార్లు, డ్రోన్లు, రోబోలు, ఎక్సవేటర్లను వాడినా ఆశించిన ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉన్నత స్థాయి సమీక్షలో సహాయక చర్యల కొనసాగింపుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**నెలరోజులు గడిచినా..**

ఎమ్మార్పి%–%ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట (ఇన్‌లెట్) వద్ద నుంచి 13.94 కిలోమీటర్ల లోపలి వరకు సొరంగం%–%1 తవ్వకాలు పూర్తయ్యాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)తో తవ్వకాలను అక్కడి నుంచి ముందుకు కొనసాగిస్తుండగా గత నెల 22న సొరంగం పైకప్పు కూలి 8 మంది కార్మికులు/ఉద్యోగులు గల్లంతైన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగి నెల రోజులు గడిచిపోగా ఇప్పటివరకు ఒక కార్మికుడి మృత దేహాన్ని మాత్రమే వెలికితీయగలిగారు. భూగర్భంలో 400 మీటర్ల దిగువన సొరంగాన్ని నిర్మిస్తున్నారు. దీంతో పైకప్పు కూలినప్పుడు భారీ పరిమాణంలో బండరాళ్లు, మట్టి, శిథిలాలు ప్రమాద స్థలానికి రెండువైపులా గుట్టల్లా ఏర్పడ్డాయి. బయటికి వెళ్లే మార్గం వైపు పేరుకుపోయిన శిథిలాల తొలగింపు పనులు మాత్రమే చేపట్టగా, శనివారం నాటికి కార్మికుల ఆచూకీకి సంబంధించి డీ1 నుంచి డీ2గా గుర్తించిన ప్రాంతాల వరకు తవ్వకాలు పూర్తయ్యాయి. దీంతో ఆదివారం కన్వేయర్ బెల్ట్ నుంచి డీ2 ప్రాంతం దిశగా తవ్వకాలు ప్రారంభించారు. ఈ ప్రాంతాల్లో తవ్వకాలు కొంత ప్రమాదకరమైనా కొన్ని జాగ్రత్తలు తీసుకుని సింగరేణి రెస్క్యూ బృందాలు సాహసించి పనులు కొనసాగిస్తున్నాయి.

**కూలిన చోట శిథిలాల కిందే మిగతా కార్మికులు!**

కేరళ నుంచి రప్పించిన కడావర్ డాగ్స్ పసిగట్టిన ప్రాంతాలన్నింటిలో తవ్వకాలు పూర్తి చేయగా, డీ2 ప్రాంతంలో ఓ మృతదేహం లభ్యమైంది. మిగిలిన ప్రాంతాల్లో తవ్వకాలు జరిపినా ఇతర కార్మికుల జాడ తెలియరాలేదు. దీంతో గల్లంతైన మిగతా కార్మికులు కచ్చితంగా సొరంగం కూలిన ప్రాంతంలో భారీ బండరాళ్లు, బురద, మట్టి శిథిలాల కిందే ఉండవచ్చని సహాయ చర్యల్లో పాల్గొంటున్న అధికారులు అనుమానిస్తున్నారు. అయితే అక్కడ తవ్వకాలు జరిపితే సొరంగానికి పైన 400 మీటర్ల వరకు ఉన్న బండరాళ్లు, మట్టి మళ్లీ కూలి పడతాయా అనే ఆందోళన వ్యక్తం అవుతోంది. సొరంగానికి రక్షణలో భాగంగా కాంక్రీట్ సెగ్మెంట్లతో లైనింగ్ చేశారు. అయితే డీ1 ప్రాంతం నుంచి ఆవలి వైపు ఏర్పాటు చేసిన ఓ కాంక్రీట్ సెగ్మెంట్‌కి పగుళ్లు వచ్చాయి. రెండు వైపులా పేరుకుపోయిన ఉక్కు, ఇతర శిథిలాలు సపోర్టుగా ఉండడంతో ప్రస్తుతానికి ఆ సెగ్మెంట్ కూలిపోకుండా ఉంది. ఒక వేళ శిథిలాలను తొలగిస్తే వెంటనే దానితో పాటు సొరంగం కుప్పకూలే ప్రమాదం ఉంటుందని, సహాయక సిబ్బంది ప్రాణాలకు ముప్పు వాటిల్లవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే సహాయక చర్యలు ఒకట్రెండు రోజులు నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిచాలనే భావనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

## నేను కేసీఆర్ అంత మంచోణ్ణి కాదు



(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఇప్పుడు ఎవడు పడితే వాడు.. భూమికి జానెడు.. మూడు ఫీట్ల ఎత్తున్నోడు ఎగిరెగిరి పడుతూ కేసీఆర్ గురించి మా ట్లాడుతున్నారని మండిపడ్డారు. వారి రంగంతా బయటపడుతుందని, ప్రజలు ఉరికించి కొట్టే రోజులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, ఏ రైతును కదిలించినా కళ్ల నుంచి నీళ్లు వస్తున్నాయని, కేసీఆర్ ఉన్నపుడే బాగుండేదంటున్నారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగరడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలని బీజేపీ చూస్తోందని, దానివల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయని, అందులో మూడు ముఖ్యమైనవి అసూయ, ద్వేషం, ఆశ అని అ న్నారు. కేసీఆర్ సీఎం అయిన రోజున 5 లక్షలు ఉన్న ఎకరం భూమి ధర.. ఆయన దిగిపోయే రోజు 50 లక్షలకు చేరిందన్నారు. కేసీఆర్ పాలనలో స్థానిక నాయకు లు ఇల్లు, కారు కొనుక్కుంటే ఆ సంపాదన ను చూపించి మంత్రు లు, కేసీఆర్, కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని కాంగ్రెస్, బీ జేపీలు ప్రజల్లో అసూ య కలిగించే ప్రచారం చేశాయని విమర్శించారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చించే సత్తా లేక దొర అంటూ ఆయనను కలవడం కష్టమని, ఫామ్‌హౌసలో దోచుకున్న సంపద దా చుకున్నాడని ద్వేషం పెంచారన్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలతో ప్రజల్లో ఆశలు రేపి... అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలో ఉండగా కొన్ని తప్పులు, లోపాలు జరిగాయని, వాటిని సరిదిద్దుకుంటామని చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో పార్టీ రజతోత్సవాలను బీఆర్ఎస్ ఖతమైందన్న సన్నాసుల నోళ్లు మూతపడేలా జరుపుకొందామని ఆయన అన్నారు.

**బీఆర్ఎస్ కార్యకర్త బైక్ ఢీకొని మహిళా కానిస్టేబుల్‌కు గాయాలు**

కరీంనగర్ క్రైం: కేటీఆర్ పర్యటన సందర్భంగా కరీంనగర్‌లో చేపట్టిన బైక్ ర్యాలీలో పుల్ల శ్రీకాంత్ అనే బీఆర్ఎస్ కార్యకర్త బుల్లెట్ అదుపుతప్పి గుండాల పద్మజ అనే కానిస్టేబుల్‌పైకి దూసుకెళ్లడంతో ఆమె గాయపడింది. ఆమె పాదంలో ఎముక విరిగింది. పోలీసులు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశారు. కేటీఆర్ ఆస్పత్రికి వెళ్లి పద్మజను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## జస్టిస్ వర్మపై దర్యాప్తు... కీలక దశకు





న్యూఢిల్లీ, మార్చి 23: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారానికి సంబంధించి.. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన నివేదిక ద్వారా పలు కీలక అంశాలు బయటపడ్డాయి! ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఈ వ్యవహారం గురించి మార్చి 15 సాయంత్రం తెలియగా.. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆయన ఈ విషయాన్ని సుప్రీం సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా దృష్టికి తీసుకెళ్లారు. శనివారం రాత్రి పొద్దుపోయాక సుప్రీంకోర్టు అప్‌లోడ్ చేసిన 25 పేజీల డాక్యుమెంట్‌లో రెండో పేజీలోనే ఈ విషయం స్పష్టంగా ఉంది. జస్టిస్ వర్మ ఇంటి ప్రాంగణంలోని స్టోర్‌రూమ్‌లో సగం తగలబడిపోయిన డబ్బు కట్టలున్న నాలుగైదు గోనెసంచులున్నట్టు ఢిల్లీ పోలీసు కమిషనర్ ఇచ్చిన నివేదిక, సీజేఐకి ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఇచ్చిన నివేదిక, వారి మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు, ప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లో డబ్బుకట్టలున్న ఫొటోలు, వీడియో లింకుతో సహా.. మొత్తం 25 పేజీల పీడీఎఫను సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ఇందులో జస్టిస్ ఉపాధ్యాయసీజేఐకి ఇచ్చిన నివేదికలో పలు కీలక విషయాలు ఉన్నాయి.

మార్చి 15 సాయంత్రం 4.50 గంటల సమయంలో లఖ్‌నవూలో ఉన్న తనకు వెల్లడించారని తెలిపారు. అదే రోజు తాను ఆ విషయాన్ని సీజేఐ దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్నీ అందులో ప్రస్తావించారు. ప్రమాదం జరిగిన రోజు జస్టిస్ వర్మ వ్యక్తిగత కార్యదర్శి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశారని.. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయలేదని జస్టిస్ ఉపాధ్యాయ స్పష్టం చేశారు. అగ్నిప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లోకి ఎవరో బలవంతంగా ప్రవేశించిన ఆనవాళ్లేవీ లేవని.. జస్టిస్ వర్మ కుటుంసభ్యులకు, పనివారికి మాత్రమే దాంట్లోకి ప్రవేశం ఉందని తేల్చిచెప్పారు. ఆ గదికి తాళం కూడా ఉందన్న విషయాన్ని.. 15వ తేదీ ఉదయం ఆ గది నుంచి సగం కాలిన వస్తువులు, ఇతర వ్యర్థాలను తొలగించిన విషయాన్ని.. అక్కడున్న సెక్యూరిటీ గార్డ్ ధ్రువీకరించాడని వెల్లడించారు. ఘటనాస్థలికి వెళ్లి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తనకు కేటాయించిన రిజిస్ట్రార్ కమ్ సెక్రటరీని ఆదేశించానని.. లఖ్‌నవూ నుంచి వచ్చాక, 16వ తేదీన తాను స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించానని చెప్పారు. అనంతరం సీజేఐని కలిసి వివరాలు సమర్పించినట్టు వెల్లడించారు. సీజేఐ ఆదేశాల మేరకు జస్టిస్ యశ్వంత్ వర్మతో ఫోన్‌లో మాట్లాడానని, 17వ తేదీన ఉదయం 8.30 గంటల సమయంలో ఆయన తనను కలిశారని చెప్పారు. “మంటలు చెలరేగిన స్టోర్ రూమ్‌లో పనికిరాని వస్తువులు, పాడైపోయిన గృహపకరణాలు, పాత ఫర్నిచర్, పరుపుల వంటివాటిని పడేస్తాం. పనివారికి, తోటపని చేసేవారికి కొన్ని సందర్భాల్లో సీపీడబ్ల్యూడీ (కేంద్ర ప్రజాపనుల విభాగం) సిబ్బందికి కూడా ఆ గది అందుబాటులో ఉంటుంది” అని జస్టిస్ వర్మ తనకు చెప్పినట్టు వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ తనకు వాట్సాప్ ద్వారా షేర్ చేసిన ఫొటోలు, వీడియోలను (సగం కాలిన నోట్ల కట్టల తాలూకూ) చూపించగా.. అదంతా తనపై జరుగుతున్న కుట్రగా జస్టిస్ వర్మ పేర్కొన్నారని వివరించారు. 20వ తేదీన ఆ ఫొటోలు, వీడియోలను సీజేఐకి పంపినట్టు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న ప్రతిపాదన గురించి తనకు సీజేఐ నుంచి సమాచారం వచ్చిందని, అందుకు తాను అంగీకరించానని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వివరాలు, జస్టిస్ వర్మ స్పందన, పోలీసు కమిషనర్ ఇచ్చిన నివేదిక, తాను జరిపిన విచారణ ప్రకారం.. ఆ గదిలోకి పనివారు, తోటపనివారు, కుటుంబసభ్యులు, సీపీడబ్ల్యూడీ సిబ్బందికి తప్ప బయటివారెవరికీ ప్రవేశం లేదని తేల్చిచెప్పారు. ప్రాథమిక ఆధారాలు ఉన్నందున ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు అవసరమని అభిప్రాయపడ్డారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 24-3-2025


# బాన్సువాడలో ఘనంగా బోనాల పండుగ





బాన్సువాడ క్రైమ్ మిర్రర్: బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు అమ్మవారికి ప్రధాన విధుల కుండా ఊరేగింపుగా వెళ్లి బోనాలను సమర్పించారు.బోనాల పండుగలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు.ఈ సందర్భంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి.అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరికి ఆ తల్లి దీవెనలు లభించాలని అమ్మవారిని కోరుకున్నట్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.ఈ బోనాల పండుగలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 7వ రోజుకు చేరుకున్న సిపిఎం పోరుబాట

**చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 9,10 వార్డులలో నెలకొన్న సమస్యలపై సిపిఎం సర్వే**

**సిపిఎం సీనియర్ నాయకులు దండ అరుణ్ కుమార్.... సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**






చౌటుప్పల్, మార్చి 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 9,10 వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు దండ అరుణ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా 9,10 వార్డులలో నెలకొన్న సమస్యలను ఇంటింటికీ అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా చిన్న కొండూరు రోడ్డు రెండు వరుసల రోడ్డు పనులు మధ్యంతరంగా ఆగిపోవడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 10 వార్డులో డ్రైనేజీ తో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని తక్షణమే డ్రైనేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఎదురుగా డ్రైనేజీ నిర్మాణం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, 9వ వార్డు కార్యదర్శి గుణమోని ఐలయ్య, పదవ వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్, నాయకులు నెలికంటి నరసింహ, చికూరు ఈదయ్య , శ్రీను, రహీం, గుణమోని రాములు, గుణమోని కృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుగులేని దేశభక్తుడు భగత్ సింగ్

**స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం౹ దత్తు నాయక్**

**మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్): విప్లవ వీరుడు స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం అంటు**



దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి నినదమిచ్చారు. ఆదివారం మృతవీరుల దినోత్సవం.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం లో భగత్ సింగ్ బుక్ ప్రతి ఒక్కరు చదవాలని వారి ఆశీస్సులు సాధించాలని బుక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా దత్తు నాయక్ మాట్లాడుతూ సరిగ్గా 94 ఏళ్ల క్రితం (23.03.1931)షహీద్ భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లను బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది.ఆ యోధులు రగిల్చిన జాతీయోద్యమ స్ఫూర్తి నిప్పు కణంలానేటికీ కోట్లాదిమంది గుండెల్లో వెలుగుతూనే ఉందన్నారు యువత ఎలా వుండాలి? తమ జీవితాలు ఎలా మల్చుకోవాలి? దేశం కోసం, ప్రజల కోసం ఎలా పని చేయాలి? అన్న దానిపై తన స్వీయ అధ్యయనం,ఆచరణ ద్వారా నేటికీ ఆదర్శప్రాయంగా నిలిచినందుకు సుఖలాలస కోసమే జీవితం కాదు, లక్ష్య సాధనకు అంకితం కావాలని సందేశమిచ్చినందుకు,జలయన్ వాలా బాగ్ లో వందలాది అమాయకుల నెత్తుటి తో తడిసిన మట్టిని తన జేబులో పెట్టుకుని,ఆ ప్రేరణ తో విప్లవ యోధుని గా,తిరుగులేని దేశ భక్తునిగా మారారు.భరత మాత అందరి తల్లి అని,ఆవిడ సంకెళ్ళ తో ఉంటే నాకు పెళ్లి,వేడుకలు వద్దని తిరస్కరించారు.వందేమాతరం, అహింస, సత్యాగ్రహం వంటి మాటలే వినిపిస్తున్న రోజున 'ఇంక్విలాబ్ జిందాబాద్'యువతను స్వతంత్ర ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లారు విద్యార్థులను చైతన్యపరిచారు అని చేసిన సేవ దేశ ప్రజలు మరువలేరని అన్నారు ఈ కార్యక్రమంలో కర్నాటి మనోహర్ వత్తుల రఘుపతి, చంద్రన్న,రాజు నరసింహ రమేష్, వివిధ పార్టీల నాయకులకు బుక్కులు దజేశారు.

# కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య

**మృతుడు సరస్వతీ గూడ గ్రామానికీ చెందిన సుధాకర్ గా గుర్తింపు**

**అప్పుగా ఇచ్చిన డబ్బుల విషయంలో గొడవపడి హత్య చేశారని పోలీసుల అనుమానం**





మహేశ్వరం ప్రతినిది ( క్రైమ్ మిర్రర్): కందుకూర్ మండలం లో ఒక వ్యక్తిని దారుణ హత్య చేసిన ఘటన చోటు చేసుకున్నది. కందుకూర్ పోలీస్ స్టేషన్ సిఐ సీతారం తెలపిన వివరాల ప్రకారం కందుకూర్ మండలం సరస్వతిగూడ గ్రామానికి చెందిన మొలగాసి సుధాకర్ వయస్సు (34)వృత్తి డ్రైవరు,కులం ముదిరాజ్ అదే గ్రామానికి చెందిన తెలిసిన వ్యక్తి అయిన సల్ల శమంత అలియాస్ శశికళ, అను ఆమెకు అవసరం నిమిత్తం గత కొన్ని రోజుల క్రితం కొంత డబ్బును అప్పుగా ఇచ్చినాడు.అయితే తేదీ 22.03.2025 నాడు మధ్యాహ్నం సమయములో సుధాకర్ కు డబ్బులు అవసరం ఉండి సరస్వతిగూడ గ్రామములోని శశికళ ఇంటికి వెళ్ళి ఆమెను డబ్బులు అడగగా,అట్టి విషయములో అక్కడ శశికళ తన తమ్ముళ్ళు అయిన మాదరమోని శేఖర్, వినయ్ లకు సుధాకర్ కు డబ్బుల విషయములో గొడవ జరిగినది. ఇట్టి విషయమై శశికళ కందుకూర్ పోలీస్ స్టేషన్ లో సుధాకర్ మీద పిర్యాదు చేసింది,విషయం తెలుసుకున్న సుధాకర్ అతను కూడా పిర్యాదు ఇవ్వడానికి తన గ్రామం నుండి వాళ్ళ అమ్మ వసంత ను బైక్ పై ఎక్కించుకుని అదే రోజు సాయంత్రం సుమారు 5:00 గంటలకు కందుకూర్ వస్తుండగా మార్గమధ్యలో మధ్యాహ్నం జరిగిన గొడవను మనసులో ఉంచుకుని సుధాకర్ ను చంపాలని అనుకుని పథకం వేసుకుని వినయ్ స్కూటీ మీద సుధాకర్ వెనకాల వస్తూ లేమురు గ్రామం దాటిన తర్వాత ఎవరు లేని ప్రదేశములో,అప్పటికే తన కోసం ఎదురు చూస్తున్న శేఖర్ తన యొక్క బండి పై ఎదురుగా వస్తూ,సుధాకర్ వస్తున్న బైక్ కు దికొట్టడంతొ సుధాకర్ ,వసంత రోడ్డు పై క్రింద పడినారు.వెంటనే శేఖర్ ,వినయ్ లు కలిసి సుధాకర్ ను కర్రలతో కొట్టి క్రింద పడేసి పక్కనే ఉన్న బండ రాళ్ళతో సుధాకర్ ను ముఖముపై విచక్షణ రహితముగా కొట్టరు,అడ్డువచ్చిన వసంతను కూడా కాలితో తన్ని రాయితో కొట్టినారు. సుధాకర్ చనిపోయాడు అనుకుని శేఖర్ మరియు వినయ్ అక్కడనుండి పారిపోయినారు. ఇట్టి గొడవలో సుధాకర్ ముఖానికి తీవ్ర రక్త గాయాలు అయినాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం తుక్కుగూడ లోని ప్రైమ్ కేర్ ఆసుపత్రి కి తీసుకుని వెళ్ళినారు. అయితే చికిత్స పొందుతూ సుధాకర్ అదే ఆసుపత్రిలో తేదీ 23.03.2025 నాడు ఉదయం సుమారు 2:00 గంటలకు మృతి చెందడు,విషయమై మృతుని తమ్ముని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కందుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# జిల్లా తైక్వాండో పోటీలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరులో ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా తైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగింది .దీనిలో విద్యార్థినీ విద్యార్థులు మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడి శ్రీనివాసులు గాంధీజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ట్రస్మ జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులని ప్రోత్సహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు .ప్రతి ఒక్కరు తైక్వాండో నేర్చుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా మంచి మెడల్స్ సాధించి మన చండూరు కి మంచి పేరు తేవాలని కోరారు .చండూరు డివిజన్ తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల నరసింహా గారు క్రీడాకారులని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల రమేష్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, చింత అనిల్ సెక్రటరీ, అంబేద్కర్, శ్రీకాంత్, సైదులు, రవిలు పాల్గొన్నారు.

# కాటేపల్లిలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మల్లప్ప పటేల్

పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్: కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలోని మల్లప్ప పటేల్ స్వగృహంలో శని వారం రాత్రి ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఇఫ్తార్ విందు ముగిసిన అనంతరం ముస్లీం సోదరులు మల్లప్ప పటేల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మైనార్టీ యువ నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ పటేల్ మాట్లాడుతూ....మల్లప్ప పటేల్ కుటుంబం వంశ పారంపర్యంగా గత వందేళ్ళుగా క్రమం తప్పకుండా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ఆ కుటుంబాన్ని అల్లా ఆనందంగా ఉంచాలని ప్రార్థించారు.మల్లప్ప పటేల్ కుటుంబం ఇఫ్తార్ విందులే కాకుండా ప్రతి సంవత్సరం బసవేశ్వర జయంతి,హనుమాన్ జయంతి,ఎడ్ల పొలాలు,దసరా ఉత్సవాలు నిర్వహించి అన్నదానం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రసూల్ పటేల్,సయ్యద్ షఫీ పటేల్,సయ్యద్ మహెబూబ్ పటేల్,ఫకీర్ శాదుల్ సాబ్,సమ్మద్ పటేల్,మహ్మద్ పటేల్,రషీద్ పటేల్,చౌటకురి శంకర్,ఆకుల నాగన్న,రాంచందర్,సాయిలు,పాండు నాయక్,బార్యానాయెక్ తదితరులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# చౌటుప్పల మండల భాజపా విస్తృత స్థాయి సమావేశం

**భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి.. చౌటుప్పల మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత**





**చౌటుప్పల్, మార్చి 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల మండల భాజపా విస్తృత స్థాయి సమావేశం మండలంలోని ఎల్లగిరి గ్రామం రీక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే రోజులు మునుగోడు లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి కార్యకర్తలు గెలవడం ఖాయం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పుడు ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించడానికి ఈ నెల 25 నుండి గ్రామ గ్రామాలలో బిజెపి కార్యకర్తలు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వకపోగా ఇంకా కుంటి సాకులు చెబుతుందన్నారు. ఈరోజు రేపు అనే విధంగా ప్రజలను మభ్యపెడుతూ పూట గడుపుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 6గ్యారంటీలలో ఆసరా పింఛన్లు 4000 ఇస్తామని చెప్పి 2500 ఇస్తున్నటువంటి వైనం అని అన్నారు . అదేవిధంగా మహిళాలకు మహాలక్ష్మి పథకం 2500 లు, చదువుకునే బాల బాలికలకు స్కూటీలు, నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, రైతు భరోసా ఇలాంటివి ఎన్నో పథకాలను ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తర్వాత మాట మార్చి 6 గ్యారెంటీల అమలను విస్మరించిందన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటి సాకులు చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతు ప్రజలకు న్యాయం జరిగే విధంగా బిజెపి కార్యకర్తలు పనిచేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఆందోల్ మైసమ్మ జలసాధన సమితికి ఈ సమావేశంలో రైతులకు నీరు అందించే విషయంలో మైసమ్మ కత్వ నుండి ఏడు రోజులు 2013 నాడే పాదయాత్ర చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మారి ఆ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడం జరిగింది అని అన్నారు. ఈ జలసాధన సమితి కి పార్టీలకతీతంగా పని చేయడానికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా సిద్ధమని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ చట్టం ద్వారా ఆదాయంతో పాటుగా సమయం కూడా కలిసి రావడం అదేవిధంగా ఎలక్షన్స్ కి అయ్యే ఖర్చును కూడా తగ్గించుకోవడం జరుగుతుంది అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతదినోత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకర్, కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాలకూర్ల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, కట్ట కృష్ణ, బత్తుల జంగయ్య గౌడ్, చినుకుని మల్లేష్ యాదవ్, కంది లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాయతి రమేష్ గౌడ్, దుర్గా కృష్ణ, బాతరాజు సత్యం, దిండు భాస్కర్, పబ్బు వంశీ, అల్మాస్ పేట గౌతమ్, బాలగోని గోవర్ధన్, నామ నరేష్, నూనె మాధవి, రేవల్లి స్వప్న, పొట్టబత్తిని బాలరత్నం, రాదారం సత్తయ్య, కొయ్యడి స్వామి, చిలువేరు రమా శంకర్, మునుకుంట్ల వెంకటేశం, శ్రీనివాస్ చారి, ఫక్కీరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం రవీందర్, ఐలయ్య యాదవ్, సత్యనారాయణ, లగ్గోని పాండు, శరత్, కొలను జనార్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి అంజిరెడ్డి, ఇస్తారు ఇమ్మడిశ్వర్, ట్రూకాలర్ రఘురాం, ఇసుక సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## రంజిత్ రెడ్డిని కలిసిన శంకర్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : నూతనంగా శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా వారు కలిసి శాలువాతో సత్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రంజిత్ రెడ్డి గోవిందమ్మ గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మడుపతి చంద్రమౌళి రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చడమే ధ్యేయం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి విజయం చరిత్రాత్మకం**

**పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెబ్బా శ్రీనివాసరావు**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నేరవేర్చడమే ధ్యేయంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పనిచేస్తారని ఆ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెబ్బా శ్రీనివాసరావు తెలిపారు.నేలకొండపల్లి మండలంలోని సూర్దేపల్లి గ్రామంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ సంఘ ఎమ్మెల్సీ విజయం చరిత్రాత్మకంగా అభివర్ణించారు. రెండున్నర దశాబ్దాలకు పైగా తాను సంఘంలో పలు పోరాటాల్లో పాల్గొన్నానని కాని ఇటీ వల ఎమ్మెల్సీ గెలుపు కోసం పని చేయడం ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఇందుకోసం పని చేసిన పీఆర్టీయు కుటుంబ సభ్యులతో పాటు విజయానికి పరోక్షంగా సహకరించిన వారికి కృతజ్ఞ తలు తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ డీఏలు బిల్లులు ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ గురుకులాలు కస్తూర్బా పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల సమస్యల పై తాను ఎమ్మెల్సీ శ్రీపాల్రెడ్డితో చర్చించగా అన్ని సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

## భగవద్గీత ఫౌండేషన్ కు ప్రతి హిందువు సహాయం చేయాలి: శంకర్పల్లి సేవా ఫౌండేషన్



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శ్రీకృష్ణ పరమాత్ముని సంపూర్ణ భగవద్గీతను పాడి ప్రపంచానికి అందించి హిందూ ధర్మం కోసం తపిస్తున్న భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గంగాధర్ శాస్త్రి సేవలకు ప్రతి భారతీయుడు సహాయం చేయాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నాడు. ఆదివారం నాడు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవపేట్ మండలం వట్టిమినపల్లి గ్రామానికి చెందిన యువకులు గీత పారాయణం చేసే పిల్లలను తీసుకెళ్లి నగరంలోని ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత ఫౌండేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయంగా సేవా ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఘంటసాల అనారోగ్యం వల్ల మిగిలిపోయిన 700 శ్లోకాలను గంగాధర్ శాస్త్రి ఏడేళ్ల పాటు సంపూర్ణ భగవద్గీతను పడటానికి తన ఆస్తిని కాక జీవితాన్ని అంకితం చేసిన గంగాధర్ శాస్త్రి త్యాగం అద్భుతమైనదని పేర్కొన్నారు సనాతనధర్మాన్ని హిందూ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేయడానికి ఆలయం లాంటి అద్భుతమైన యూనివర్సిటీ భవనం కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనంతరం ఫౌండేషన్ భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి ఇంట గీత జ్యోతి వెలగాలని ఆ విధంగా తల్లిదండ్రులు పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు పిల్లలు పాడిన శ్లోకాలను విని అభినందించి ఈ పిల్లలకు గీతా పారాయణం మీద శ్రద్ధ కలిగేలా ప్రోత్సహిస్తున్న వెంకటయ్యను మెచ్చుకున్నారు ప్రస్తుతం గీతా పారాయణం ప్రతి గ్రామంలోని పిల్లలు విద్యార్థులు యువకులు మహిళలు పటిస్తే సర్వ కార్యసిద్ధి కలుగుతుందని ఆయన పిలుపునిచ్చారు ఆయన చేతుల మీదుగా పిల్లలందరికీ భగవద్గీత బుక్స్ ని అందించారు ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేనేంద్ర చారి టీచర్ కళావతి లక్ష్మణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. మరియు యాదగిరిగుట్ట ఆలయ సీఈవో పాల్గొన్నారు.




## భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి- బూడిద సురేష్ ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో కమ్యూనిస్ట్ నాయకులు బూడిద సురేష్ ఆధ్వర్యంలో, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1907 సెప్టెంబర్ 28తేదిన ప్రస్తుత పాకిస్తాన్ లోని లాహోర్ లో జన్మించి, చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారని, భారత మాతను చెర నుండి విడిపించడానికి అసమానపోరటం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేలా అమర త్యాగాలకు దేశం గర్విస్తుందని అన్నారు. ఈ ముగ్గురి వీరులను బ్రిటిష్ వలస పాలకులు అన్యాయంగా 1931 మార్చి 23న సాయంత్రం 7:33 నిమిషాలకు ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉన్న పంజాబ్ హుసేన్ వాల ప్రావిన్స్ జైల్ లో, ఈ వీరులను ఉరికంభానికి భళి ఇచ్చారన్నారు. ఈ వీరులు దేశం కోసం ఉరిని కూడ ఆనందంగా స్వీకరించి విప్లవం వర్ధిల్లాలని నినాదం ఇచ్చిన రోజు మార్చి 23 కనుక, ఈ రోజు షాహిద్ దివాసుగా జరుపుకుంటున్నామన్నారు. భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకుంటూ, నేటితరం యువత వారి మార్గంలో నడిచి దేశ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్ సిపిఐ మండల పార్టీ కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, కొన్రెడ్డి గిరి, తమ్మడిపల్లి మాజీ ఎంపీటీసీ జిల్లా బాలకిషన్ యాదయ్య మండల నాయకులు జిల్లా శేఖర్, అనిమల రవి, కిరణ్, చింటూ, యాదగిరి, మహేష్ , యాదయ్య, గిరి, రామారావు , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్, మార్చి 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలంలోని చైతన్య జూనియర్ కళాశాల 2008-10 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామ శివారు ఆందోల్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో గల ఫంక్షన్ హాల్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ కళాశాలకు వచ్చి చదువుకున్ననాటి తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. సరిగ్గా 15 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమోంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి సార్, విద్యార్థులు మహమ్మద్ తాజ్, ఎడ్ల రాఘవేందర్, ఊదరి శ్రీనివాస్, కోత్వాల్ లిఖిత్ కుమార్, మిరియాల శివకుమార్, నల్లా అరుణ్ కుమార్, ఐతరాజు అశోక్, తంగడిపల్లి నరహరి, వెంకట్ రెడ్డి, లింగస్వామి, కృష్ణ, ఓబుల్ రెడ్డి, సాయిరాం రెడ్డి, శిల్పారెడ్డి, స్నేహలత రెడ్డి, స్వాతి, సుస్మిత, సరిత, మాధవి, శ్రావణి పాల్గొన్నారు.




## అ'పూర్వ' సమ్మేళనం... వెల్లివిరిసిన ఆనందం...!!

**ఘనంగా పర్వేద 2003-2004 టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం...!!**

**విద్యార్థుల ఉన్నతే గురువులకు ఆనందం...!!**

**పూర్వ విద్యార్థులకు సూచించిన ఆనాటి ఉపాధ్యాయులు...!!**

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి

**జడ్.పి.హెచ్.ఎస్ పర్వేద హైస్కూల్లో 21 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.**

ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి ఒకే విద్య సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు. ముఖ్య అతిథులు: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామ్ రెడ్డి, శతావధాని శ్రీ మలుగ అంజయ్యఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు , రిటైర్, జిహెచ్ హేమ్ ప్రకాష్ సింగ్ ఉపాధ్యాయులు అనిల్ కుమార్ , గోపాల్ రెడ్డి, సంగారెడ్డి, నరేందర్, మోహన్ రావు, గీతా బాయి, రాములు , లక్ష్మయ్య, రాములు, అనంత కిషన్ రావు, ఎల్లయ్య, వెంకట్ రెడ్డి, వెంకటేశం, లక్ష్మయ్య, సుధాకర్ గౌడ్, మంగమ్మ, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

## జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లకు అదనంగా కేటాయించాలి

## జర్నలిస్టులు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి

## టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** ఉద్యోగులకు మాదిరిగా జర్నలిస్టులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల, విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు అధికమయ్యాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూన్న జర్నలిస్టులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ల గడువు తీరిపోయినప్పటికీ ఇప్పటికే మూడు పర్యాయాలు వాయిదా వేస్తూ గడువు పెంచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వెంటనే అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఢిల్లీ మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పదివేల కు తగ్గకుండా జర్నలిస్టుల చివరి మజిలీ సాఫీగా సాగేందుకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మహిళా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం మీడియా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి రాత్రివేళ ఇంటికి క్షేమంగా చేరుకునేందుకు ప్రైవేట్ రవాణా సౌకర్యం కల్పించా లన్నారు. గత ప్రభుత్వం ప్రెస్ అకాడమీకి 100 కోట్లు కేటాయిస్తానని చెప్పినప్పటికీ అందులో సగం కూడా కేటాయించలేదని, ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లు జమ చేయాల న్నారు. జర్నలిస్టులకు సాంకేతిక శిక్షణా తరగతులు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులు కూడా పత్రికా విలువలను పెంచేందుకు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండ మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోజ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెపురి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అయూబ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, కందుల రాంప్రసాద్, పాలకూరి నాగరాజు, నాగేందర్, ఉప్పతల మహేష్, సురేష్ పాల్గొన్నారు.



## శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వైదిక బ్రాహ్మణ పరిషత్తు ఆధ్వర్యంలో నాదర్‌గుల్‌లోని సభ్య కార్యాలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, బ్రహ్మశ్రీ డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. షష్టగ్రహ కూటమి కారణంగా ఏర్పడే సమస్యలను ఎదుర్కోవడం కోసం వేద పారాయణ, లలితా, విష్ణు సహస్రనామ పారాయణాలు చేయాలని ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ కాకునూరి సూర్యనారాయణ మూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ కొలాచల కృష్ణ మూర్తి శర్మ, అనంతుని జగన్నాథశర్మ, వెంకటేశం ప్రభాకర శర్మ, రవినారాయణ మూర్తి శర్మ, ప్రకాశ శర్మతో పాటు కార్య వర్గ సభ్యులు ఆధ్యాత్మిక వేత్తలు, గురువులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు ఘన సన్మానం




చౌటుప్పల్, మార్చి 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు లను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రొండి నరసింహ, భాస్కర్, చివర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి ప్రమాదాల నివారణకు చర్యలు సి.ఐ రాంనరసింహా రెడ్డి...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రదేశాలను సందర్శించిన ధర్మపురి సి.ఐ రాం నరసింహా రెడ్డి,గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమం భాగంగా ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) లను సందర్శించి మున్సిపల్, ఆర్ అండ్ బి, హైవే అథారిటీలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రజల విలువైన ప్రాణాలు కాపాడాలని ఆదేశించారు.ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు కోసం తగిన సూచనలు చేశారు.ఈ చర్యలు రోడ్ ప్రమాదాలను తగ్గించడానికి, ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడానికి తీసుకుంటున్నామని సురక్షిత ప్రయాణం కార్యక్రమం ప్రజల రోడ్ భద్రతను మెరుగుపరిచేలా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ గారు వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారువేగాన్ని తగ్గించాలి %-% మూల మలుపులకు సమీపిస్తున్నప్పుడు వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలి.హెచ్చరిక బోర్డులను గమనించాలి – మలుపుల వద్ద ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులు, హెచ్చరిక సూచనలను పాటించాలి. హార్న్ ఇవ్వాలి – ముందు వెనుక వాహనదారులకు స్పష్టమైన సంకేతం ఇచ్చేందుకు హార్న్ వాయించాలి.ఓవర్‌టేక్ చేయకూడదు – మలుపు ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం కాబట్టి, దీన్ని పూర్తిగా నివారించాలి. స్పీడ్ బ్రేకర్లను గమనించాలి – మలుపులకు ముందుగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గమనించి, జాగ్రత్తగా వెళ్లాలి.హెడ్లైట్లు & ఇండికేటర్లు వాడాలి – రాత్రి సమయంలో హెడ్లైట్లు ఉపయోగించి, అవసరమైన చోట ఇండికేటర్లు చూపించి ప్రయాణించాలి.డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి – మొబైల్ ఫోన్ వాడకూడదు, దృష్టి మరలకుండా జాగ్రత్తపడాలి.ఈ సూచనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చని, ప్రయాణం సురక్షితంగా ఉండడానికి ఇది ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్.ఐ సతీష్, బుగ్గారం ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఇఫ్తార్ విందు....



**చండూరు, క్రైమ్ మిర్రర్:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్న చండూరు పట్టణ ముస్లింలకు చండూరు యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్ పాష ఆధ్వర్యంలో చండూరు ముస్లిం సోదరులకు, చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులకు మసీదులో ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. అనంతరం యం.డి .నిరంజన్ అలీ విద్యుత్ రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ శాలువాలతో పట్టణ కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కోడిగిరి బాబు, కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, నల్లగంటి మల్లేశం, కలిమికొండ జనార్ధన్, మారయ్య, మాస కృష్ణ, ఇరిగి వెంకన్న, బెల్లంకొండ శేఖర్ , ఆంజనేయులు,మత గురువు ముజాహిద్ ,ఖమ్రుద్దీన్ ,కరెంటు షరీఫ్ పాష, సయ్యద్ జావేద్, ఎజాస్ ,సాదక్ , రహీం బాబా, జిన్నా, హైమద్, జమీల్, సజ్జు, వాజిద్ ,చాంద్ పాష, గౌస్ మియా ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమించిన యువతి మృతి చెందడంతో... మనస్థాపంతో యువకుడి ఆత్మహత్యయత్నం

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి షాద్ నగర్:** ప్రేమించిన యువతి చనిపోవడంతో మనస్థాపానికి గురైన యువకుడు తను ఉంటున్న హాస్టల్ పై నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చందు అనే విద్యార్థి షాద్ నగర్ పట్టణంలోని పాత జాతీయ రహదారిలో గల బిసి బాలుర కళాశాల వసతి గృహంలో ఉంటూ ఇంటర్మీడియట్ చదువుకుంటున్నాడు. ఇంటర్ పరీక్షలు పూర్తయినప్పటికీ చందు తన స్వగ్రామానికి వెళ్లకుండా హాస్టల్ లోనే ఉంటున్నాడు. నెల రోజుల క్రితం తను ప్రేమించిన యువతి మరణించడంతో మనస్థాపనతో ఉన్న చందు తాను కూడా తను చాలించాలనుకున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం చందు తను ఉంటున్న హాస్టల్ గదిలో ఎవరూ లేనిది చూసి ఫ్యాన్ కు బెడ్ షీట్ తో బిగించి ఉరివేసుకొనేందుకు ప్రయత్నించి విఫలం అయ్యాడు. అనంతరం హాస్టల్ బిల్డింగ్ పై నుండి చందు కిందకు దూకేశాడు. షాపింగ్ మాల్ ముందు చందు తీవ్ర గాయాలతో పడి ఉండడాన్ని చూసిన సెక్యూరిటీ సిబ్బంది స్థానికుల సహాయంతో వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. హాస్టల్లో ఉంటున్న డిగ్రీ విద్యార్థులు చందు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇదిలా ఉండగా తన తమ్ముడు ప్రేమించిన అమ్మాయి చనిపోవడంతో కొంతకాలంగా మనస్పపంతో ఉన్నాడని , ఇందులో భాగంగానే హాస్టల్ భవనం పై నుండి జూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటాడంటూ చందు అన్న విష్ణు షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## ఇదేనా నీ జీవనశైలి

### జూనియర్ లెక్చరర్ సుధాకర్




క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :
ఇదేనా నీ జీవనశైలి !
చనువిచ్చానని చులకన
చేస్తావెందుకు జీవితానిచ్చిన
తల్లిదండ్రుల్ని పక్కన
పెడతావెందుకు వ్యసనాలకు
బానిసై బాధపడతావెందుకు
బంధుత్వాలు మరిచి ఇంటర్నెట్
లోనే మునిగిపోతావెందుకు
బతుకు భారమై
బాధపడుతుంటే దారి చూపిన
వారిని గుర్తుంచుకోవెందుకు
చదువు కాదు సంస్కారం
గొప్పది ధనం కాదు వ్యక్తిత్వం గొప్పది కులమతాలు కాదు మానవత్వం గొప్పది
ఎదుగుదల కాదు కృతజ్ఞత గొప్పది దేహ సౌందర్యం కాదు ఆత్మ సౌందర్యం
గొప్పది విజయం కాదు వినయం గొప్పది

## గణేష్ కు ఆర్థిక సహాయం చేస్తున్న మిత్రులు

### సహచరునికి అండగా నిలబడిన తోటి మిత్రులు

### రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం



**చౌటుప్పల్, మార్చి 23, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి, సహచర మిత్రుడు గోశిక గణేష్ కుమార్ గత మూడు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సహచర మిత్రులు ఆదివారం కలిసి సహచర మిత్రున్ని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం తమ వంతుగా రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం చేశారు. గణేష్ కుమార్ కు తాము అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి సహచర మిత్రులు దేప రాజు, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, వరగంటి శ్రీనివాస్, గోశిక భాస్కర్, బడుగు రవికుమార్, కోసణం శ్రీనివాస్, గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, గంజి కృష్ణ, కంచర్ల వెంకట్ రెడ్డి, కంచరకుంట్ల ఉదయభాస్కర్ రెడ్డి, తడకమళ్ళ శివకుమార్, గోశిక బాలనరసింహ పాల్గొన్నారు.



## సిరీస్ కివీస్ వశం నాలుగో టీ20లో పాక్ పరాభవం

మౌంట్ మాంగనుయ్: సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే సొంతం చేసుకుంది. బే ఓవల్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన నాలుగో టీ20లో కివీస్.. 115 పరుగుల భారీ తేడాతో నెగ్గి సిరీస్‌లో 3-1 ఆధిక్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 220 పరుగుల భారీ స్కోరు చేసింది. ఫిన్ అలెన్ (20 బంతుల్లో 50, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), కెప్టెన్ మైఖేల్ బ్రాస్‌వెల్ (26 బంతుల్లో 46 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), సీఫర్ట్ (22 బంతుల్లో 44, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) వీరవిహారం చేశారు. ఎప్పుడెలా ఆడుతుందో తెలియని పాక్.. ఛేదనలో 16.2 ఓవర్లలో 105 పరుగులకే కుప్పకూలింది.




# ఇ'షాన్‌దార్' రైజర్స్

ప్లే విత్ ఫైర్'..ఈ ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్‌హైదరాబాద్ స్లోగన్! ఫైర్ కాదురా బాబు ఇది వైల్డ్‌ఫైర్ అంటూ రైజర్స్ బ్యాటర్లు ఉప్పల్‌లో రికార్డుల హోరు సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను చీల్చిచెండాడుతూ సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యుత్తమ స్కోరు (286)ను తమ పేరిట లిఖించుకున్నారు. అభిషేక్‌శర్మ, హెడ్ జోరుతో మొదలైన రైజర్స్ పరుగుల వరద ఇషాన్ కిషన్ ధనాధన్ సెంచరీతో పతాక స్థాయికి చేరుకుంది. రైజర్స్ తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్న పాకెట్ డైనమైట్ ఇషాన్.. ఉప్పల్‌లో రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కండ్లు చెదిరే ఫోర్లు, సిక్స్‌లతో అభిమానులను హోరెత్తించాడు. భారీ లక్ష్యఛేదనలో జురెల్, శాంసన్ అర్ధసెంచరీలతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు. ఈ సీజన్‌లో హైదరాబాద్ తమ ప్రత్యర్థులకు కాస్కోండి అంటూ హెచ్చరికలు పంపి 18వ సీజన్‌ను అదిరిపోయే రికార్డులతో మొదలుపెట్టింది. హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఐపీఎల్-18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదిరిపోయే బోణీ కొట్టింది. నిరుటి సీజన్ జోరును ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తూ భారీ విజయంతో కదంతొక్కింది. ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత ఇషాన్ కిషన్(47 బంతుల్లో 106 నాటౌట్, 11ఫోర్లు, 6సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(31 బంతుల్లో 67, 9ఫోర్లు, 3సిక్స్‌లు) చెలరేగడంతో హైదరాబాద్ 20 ఓవర్లలో 286-6 స్కోరు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యుత్తమ స్కోరు. తుషార్ (3-44), తీక్షణ(2-52) రాణించారు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 242-6 స్కోరుకే పరిమితమైంది. జురెల్(35 బంతుల్లో 70, 5ఫోర్లు, 6సిక్స్‌లు), శాంసన్(37 బంతుల్లో 66, 7ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. సిమ్రన్‌జీత్‌సింగ్ (2-46), హర్షల్‌పటేల్ (2-34) రెండేసి వికెట్లు తీశారు. ఇషాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

రైజర్స్ ధనాధన్:అందరూ ఊహించినట్లుగా గత సీజన్‌కు కొనసాగింపా? అన్నట్లుగా సన్‌రైజర్స్ బ్యాటర్లు ఆది నుంచే వీరవిహారం చేశారు. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బరిలోకి దిగిన రైజర్స్ ఓపెనర్లు అభిషేక్ (11 బంతుల్లో 24, 5 ఫోర్లు), హెడ్.. రాయల్స్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించారు. ఫజుల్లా ఫారుఖీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అభిషేక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో హెడ్ తానేం తక్కువ కాదన్నట్లు బౌండరీలు బాదడంతో రైజర్స్ స్కోరు మొదటి నుంచే రాకెట్ వేగాన్ని తలపించింది. ఫారుఖీ వేసిన 3వ ఓవర్‌లో అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగితే హెడ్ భారీ సిక్స్‌తో విరుచుకుపడ్డాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన తీక్షణ..అభిషేక్‌ను ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అభిషేక్ ఔటయ్యాడని ఊపిరి తీసుకునేంత లోపే ఇషాన్ రూపంలో మరో సునామీ రాయల్స్‌ను ముంచెత్తింది. రెండో బంతి నుంచే దంచుడు మొదలుపెట్టిన ఇషాన్..మళ్లీ వెను దిరిగి చూసుకోలేదు. హెడ్ బాదుడుకు జోఫ్రా ఆర్చర్ బలయ్యాడు. ఐదో ఓవర్లో అతడు వరుస బంతుల్లో 4,6,0,4,4,4తో 23 పరుగులు స్కోరు బోర్డుకు జతచేశాడు. పవర్‌ప్లే పూర్తయ్యే సరికి రైజర్స్ వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది. తుషార్ 10వ ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన హెడ్.. హెట్‌మైర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరుగడంతో 85 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక తన వంతు అన్నట్లు నితీశ్‌కుమార్‌రెడ్డి వచ్చి రావడంతోనే రాయల్స్ బౌలర్లకు ఫోర్‌తో స్వాగతం పలికాడు.

**ఇషాన్ 'పవర్' హిట్టింగ్:**

ఈ సీజన్‌లో తొలిసారి సన్‌రైజర్స్‌కు ఆడుతున్న ఇషాన్‌కిషన్ తన సత్తాఏంటో చేతల్లో చూపెట్టాడు. జాతీయ జట్టులో రీఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న ఈ జార?ండ్ డైనమైట్ పవర్ హిట్టింగ్‌తో అభిమానులను అలరించాడు. ఎక్కడా గేర్ మార్చకుండా ఆడిన ఇషాన్..ఆర్చర్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లతో 25 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇక లాభం లేదనుకుని తీక్షణను తీసుకొచ్చిన కెప్టెన్ పరాగ్ ప్రయత్నం నెరవేరింది. షాట్ ఆడే ప్రయత్నంలో మిడాఫ్‌లో జైస్వాల్ క్యాచ్‌తో నితీశ్ వెనుదిరుగడంతో రైజర్స్ 208-3 స్కోరు చేరింది. దీంతో తక్కువ ఓవర్లలో 200 మార్క్ అందుకున్న జట్టుగా రైజర్స్ నిలిచింది. ఓవైపు వికెట్లు పడుతున్నా..ఇషాన్ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా నింపాదిగా బ్యాటింగ్ కొనసాగించాడు. మరోవైపు క్రీజులోకి వచ్చిన క్లాసెన్ (34)..కిషన్‌కు జత కలువడంతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. ఆర్చర్ 18వ ఓవర్‌లో క్లాసెన్ 4, 4, 4, 4 బాదితే కిషన్ మరో ఫోర్‌తో 23 పరుగులు జతకలిశాయి. సందీప్‌శర్మ 19వ ఓవర్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరుగగా, వరుసగా రెండు సిక్స్‌లతో ఇషాన్ రైజర్స్ అరంగేట్రం మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. 2016 నుంచి ఐపీఎల్ ఆడుతున్న ఇషాన్‌కు ఈ లీగ్‌లో ఇదే తొలి శతకం. గతంలో అతడి అత్యుత్తమ స్కోరు 99. జురెల్,

**శాంసన్ పోరాడినా..**


భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు సరైన శుభారంభం దక్కలేదు. 24 పరుగులకే జైస్వాల్(1), కెప్టెన్ పరాగ్(4) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ క్రమంలో జురెల్, శాంసన్..రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరూ దూకుడే లక్ష్యంగా ఆడుతూ లక్ష్యాన్ని అంతకంతకు కరిగించే ప్రయత్నం చేశారు. భారీ షాట్లతో విరుచుకుపడుతూ అభిమాలను అలరించారు. ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న క్రమంలో శాంసన్, జురెల్ వెంటవెంటనే ఔట్ కావడంతో రాజస్థాన్ ఓటమి ఖరారైంది. ఆఖర్లో హెట్‌మైర్(42), శుభమ్ దూబే(34 నాటౌట్) ఆకట్టుకున్నా లాభం లేకపోయింది.

# చెన్నైదే ఎల్‌క్లాసికో

### ముంబైపై ఉత్కంఠ గెలుపు

### మెరిసిన నూర్ అహ్మద్ రచిన్, గైక్వాడ్ అర్ధ శతకాలు

చెన్నై: ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లుగా ఉన్న ముంబై ఇండియన్స్ (ఎంఐ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మధ్య జరిగిన ఈ సీజన్ తొలి 'ఎల్‌క్లాసికో' పోరులో చెన్నైదే పైచేయి అయింది. ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇరుజట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో చెన్నై.. 4 వికెట్ల తేడాతో గెలిచి మెగాటోర్నీని విజయంతో ఆరంభించింది. టాస్ గెలిచి ముందు ప్రత్యర్థిని స్పిన్ ఉచ్చులో బంధించిన సీఎస్‌కే.. ఆ జట్టును 155/9కే పరిమితం చేసింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఆడుతున్న ఆఫ్గానిస్థాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ (4/18) స్పిన్ మాయకు తోడు ఖలీల్ అహ్మద్ (3/29) పేస్‌కు ముంబై నిలవలేకపోయింది. తిలక్ వర్మ (25 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ కాగా తాత్కాలిక సారథి సూర్యకుమార్ యాదవ్ (29), దీపక్ చాహర్ (15 బంతుల్లో 28 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించారు. ఛేదనలో ఒక దశలో చెన్నై.. 78/2తో పటిష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ (26 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) క్రీజులో ఉన్నంతసేపు చెన్నై స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. కానీ ముంబై స్పిన్నర్ విఘ్నేశ్ (3/32) స్పిన్‌తో ఆతిథ్య జట్టు విజయం కోసం చెమటోడ్చక తప్పలేదు. గైక్వాడ్‌తో పాటు దూబె (9), హుడా (3), కరన్ (4) నిష్క్రమించినా రచిన్ రవీంద్ర (45 బంతుల్లో 65



నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), జడేజా (17) చెన్నైని విజయతీరాలకు చేర్చారు. ఆఖర్లో జడ్డూ రనౌట్‌గా నిష్క్రమించడంతో ధోనీ క్రీజులోకి రాగానే చిదంబరం స్టేడియం హోరెత్తిపోయింది. నూర్ అహ్మద్‌కే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**తిప్పేసిన నూర్**

ముంబై తొలి ఓవర్‌లోనే రోహిత్ శర్మ వికెట్‌ను కోల్పోయింది. ఖలీల్.. రోహిత్‌ను డకౌట్ చేయడంతో పాటు రికెల్టన్ (13)నూ క్లీన్‌బౌల్డ్ చేసి ముంబైని ఆదిలోనే దెబ్బకొట్టాడు. విల్ జాక్స్ (11)ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. 8వ ఓవర్లో బంతిని అందుకున్న నూర్.. తన రెండో ఓవర్లోనే సూర్యను బోల్తా కొట్టించాడు. వికెట్ల వెనుక ధోనీ అద్భుత స్టంపింగ్‌తో సూర్య ఇన్నింగ్స్‌కు తెరపడింది. 13వ ఓవర్లో నూర్.. రాబిన్ మింజ్ (3), తిలక్ (31)ను ఔట్ చేసి ముంబైకి డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. తన చివరి ఓవర్లో అతడు నమన్ (17)నూ బౌల్డ్ చేశాడు. నాలుగు ఓవర్లలో అతడు ఒక్క బౌండరీకి కూడా ఇవ్వలేదు.


GHMC

hmda Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.